మార్నింగ్ వాక్ విత్ బండారి లక్ష్మారెడ్డి



2




# మనం రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

ఆదివారం | 26 | నవంబర్ | 2023 | పేజీలు : 7


# కమలదళ సేనకు పాదాభివందనం

- సకల జనుల విజయసంకల్ప సభను జయప్రదం చేసిన కమలదళ సేనకు పాదాభివందనం
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, నవంబర్ 25 (మనం న్యూస్)** : ప్రధాని మోడీజీకి ధన్యవాదాలు తుక్కుగూడలో సకల జనుల విజయసంకల్ప సభను జయప్రదం చేసిన కమలదళ సేనకు పాదాభివందనం సభ బయట ఉండిపోయిన లక్షలాది మంది కాషాయ శ్రేణులు నిరుత్సాహ పడకుండా డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీ చేసుకుందాం. మోడీజీ సభకు సహకరించిన రాష్ట్ర, రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ జెండా భారీ మేజార్టీతో ఎగిరేస్తాం అందెల శ్రీరాములు యాదవ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి. మహేశ్వరం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. తుక్కుగూడ వేదికగా దేశ ప్రధాని మోడీజీ చేసిన సందేశం స్ఫూర్తిగా మహేశ్వరం శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయం సాక్షిగా డిసెంబర్ 3న బీజేపీ జెండా ఎగరేసేందుకు కమలదళ శ్రేణులు కష్టపడాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోడీ సభకు చేరుకోలేక సభ బయట, రోడ్లపై ఆగి పోయిన నా ఆప్తులకు..నా విన్నపం. ఇదే స్ఫూర్తిగా పని చేసి డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీ చేసుకుందామని విజ్ఞప్తి. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో యువత భారీ సంఖ్యలో పాల్గొని... మీతోపాటు మీ కుటుంబ, బంధు మిత్రులు, స్నేహితులతో ఓట్లు వేయించి... రాజ్యాంగ కల్పించిన ఓటుహక్కును వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. మన కోసం – మన మహేశ్వరం కోసం – మన బిడ్డల కోసం ఈ ఐదురోజులు కష్టపడి పని చేసి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరుతున్నా.









# ఇబ్రహీంపట్నంలో కారు జోరు

- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి జోరుగా ప్రచారం

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 (మనం న్యూస్)** : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని రాందాస్ పల్లి, మలిశెట్టిగూడా, చింతపల్లిగూడా మంగళపల్లి, సాహెగూడా, బొంగులూరు ఆదిభట్ల, కొంగరకాలన్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి జోరుగా ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎమ్ కె ఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ ద్వారా 1068 మంది ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి అలాగే ఈ మున్సిపాలిటీలో ఫాక్స్ కాన్ కంపెనీతో ఏర్పాటుతో ఎంతోమంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, నియోజవర్గంలో ఇక నిరుద్యోగ సమస్యనే ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. తాగునీటి సమస్య లేకుండా మంచినీటి

– మిగతా 2లో..

## ఇబ్రహీంపట్నంలో కారు జోరు



(మొదటిపేజీ తరువాయి)

వసతి ఏర్పాటు, రోడ్లు,మౌలిక సదుపాయాలు కల్పించి మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. ఈ మున్సిపాలిటీలో ఔటర్ రింగ్ రోడ్డు,వివిధ కంపెనీలు ఏర్పాటు చేయడంతో ప్రత్యక్ష, పరోక్షంగా అందరికీ ఉపాధి లభించిందన్నారు.సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలు కూడా ప్రజలందరికీ నిరంతరాయంగా అందుతున్నాయని, మరింత అభివృద్ధి జరగాలంటే మరో మారు కెసిఆర్ రావాలని, అందరూ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ ఎస్ పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ విత్ బండారి లక్ష్మారెడ్డి

- ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 25 (మనం న్యూస్) : ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ లో మార్నింగ్ వాక్ చేస్తూ వాకర్స్‌తో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ నమూనా బ్యాలెట్ పై అవగాహన కల్పిస్తూ, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లా పూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ కటార్ల భాస్కర్, ఉస్మాన్, వై.మల్లేశ్, ధర్మా రెడ్డి, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, నోమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డి బలగం కదులుతున్నది బలం పెరుగుతున్నది



ఉప్పల్, నవంబర్ 25 (మనం న్యూస్) : నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాయి సాదినేని, నిఖిల్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాచారం డివిజన్ మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీలోకి గులాబీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు.

# రాజ్యాంగం లేకుండా ప్రజాస్వామ్యం లేదు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి

రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 25 (మనం న్యూస్) : రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ సంస్థ, బార్ అసోసియేషన్ సంయుక్తంగా 'జాతీయ న్యాయ దినోత్సవం' నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ 'భారత ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా.. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేలా రాజ్యాంగాన్ని రూపొందించారు అని అన్నారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను ప్రజలకు రక్షణ కవచాలుగా మార్చారు. జీవించే హక్కు, చట్టం అందరికీ సమానం, రక్షణ హక్కు, స్వేచ్ఛ, దోపిడీకి నిరోధించడం, మత స్వేచ్ఛ, అణ గారిన వర్గాల రక్షణ, హక్కులకు భంగం కలిగితే నేరుగా దేశ అత్యున్నత న్యాయ స్థానానికి ఆశ్రయించే హక్కును ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించింది అని తెలిపారు. దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం ఉండాలని, వివక్ష లేకుండా ప్రజలందరూ హక్కులు పొందేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాధవ రెడ్డి, ఇట్టి కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, మహాత్మా గాంధీ న్యాయ కళాశాల విద్యార్థులు, తక్షశిల స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మధు యాష్కీ గౌడ్



ఎల్బీనగర్, నవంబర్ 25 (మనం న్యూస్) : ఎల్బీనగర్‌లో సురభి ఎలైట్ లో రంగారెడ్డి జిల్లా కోర్టు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ దాదాపు 200 మంది న్యాయవాదులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఉపయోగపడే అనేక అంశాలను చేర్చాం అన్నారు. న్యాయవాద రక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు 5 ఏళ్ల వరకు 5000ల రూపాయలు ఇస్తామన్నరు., బిఆర్ఎస్ పార్టీ వాళ్లు 40వేల బోగస్ ఓట్లు రిజిస్టర్ చేసారని తెలిసింది. బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా చర్యలకు పాల్పడుతున్నారు. వాటిని గుర్తించి న్యాయవాద మిత్రులు ఫిర్యాదు చేయాలని కోరారు. నేను ఒకటే నమ్ముతాను సత్యమేవ జయతే, నీతిగా నిజాయితీగా పోరాడుతున్న నావైపు ప్రజలు నిలబడుతున్నారు. వారి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే స్ట్రీట్ కార్నర్ మీటింగ్లలో పాల్గొని ప్రజల్లో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపడంతో పాటు రేపు ఎమ్మెల్యే గెలిచాక క్యాబినెట్లో కీలక స్థానంలో ఉండబోతున్నట్లు ప్రకటించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకొస్తానని, ఎల్బీనగర్ని కబ్జాదారుల నుండి విముక్తి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పి. దేవరాజ్, ప్రభాకర్ నిర్వహించగా చెలకని వెంకట యాదవ్, పులి అన్వేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## బర్రెలక్క (శిరీష) బలగం కదులుతున్నది బలం పెరుగుతున్నది

ఉప్పల్, నవంబర్ 25 (మనం న్యూస్) : నిరుద్యోగుల పోరాటాన్ని జెంక కుండా, బెంకకుండా ఎన్నికల రంగంలో ధైర్యంగా నిలబడి కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్క (శిరీష ) కు మద్దతు ప్రకటిస్తూ... సామాజిక తత్వ వేత్త ప్రపంచ మేధావి ప్రో. కంచె ఐలయ్య ఓయూ విద్యార్థి సంఘాలు-ఓయూ జేఏసీ-నిరుద్యోగ జేఏసీ డా.నలిగంటి శరత్ చమార్, కొల్లూరి భరత్ ,కొల్లూరి సత్తయ్య,జంగిలి దర్శన్, ప్రో. ప్రభంజన్ యాదవ్, సమక్షంలో ఓయూ ఆరట్స్ కాలేజ్ నుండి కొల్లాపూర్ నియోజక వర్గానికి వెహికిల్స్ కాన్వాయ్ ప్రచార యాత్రకు వెళ్ళింది. ఈ సందర్భంగా ప్రో.కంచె ఐలయ్య మాట్లాడుతూ.. నిరుద్యోగ విద్యార్థుల గొంతును ధైర్యంగా వినిపించడానికి ముందుకు వచ్చి కొల్లాపూర్ నియోజకవర్గం నుండి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్కను గెలిపించి, ప్రజాస్వామ్యన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ విద్యార్థి నాయకులు కాసర్ల మధుసూదన్, విజయేందర్, ప్రశాంత్ చిన్నా,సమీర్, యువరాజ్, అంజలి, శ్వేతా . ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు,జంగిలి దర్శన్ డి బి ఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ పిహెచ్‌డి రిసర్చ్ స్కాలర్ ఉస్మానియా యూనివర్సిటీ,



ప్రజా ఉద్యమకారులు, ప్రొఫెసర్లు, మహిళ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం

ఉప్పల్, నవంబర్ 25 (మనం న్యూస్) : ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పి, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ప్రిన్సిపల్స్ సత్తిరెడ్డి, రాంచందర్ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బీజేపీ, కాంగ్రెస్‌లు రైతుల పాలిట శత్రువులు





**మహేశ్వరం నవంబర్ 25 (మనం న్యూస్) :** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతుల పాలిట శత్రువులని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రైతులకు రైతుబంధు నిధులను ఇవ్వకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వడంతో రైతులకు న్యాయం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. శనివారం నాడు రావిర్యాల, మోహబ్బత్ నగర్, కే. సి. తండా, మహేశ్వరం, తుక్కు గూడ జరిగిన రోడ్ షో లలో మంత్రి ప్రసంగించారు. తెలంగాణలో కర్ణాటక మోడల్ అమలు చేస్తామని పేర్కొంటూ రైతులకు మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనడం శోచనీయమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నా. కేవలం మూడు గంటలు రైతులకు చాలని అవమానపరచడం కాంగ్రెస్ పార్టీకి తగదని మంత్రి పేర్కొ న్నారు. అవసరమైతే రైతులు 10 ఎచ్ పి మోటార్లు బిగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఉచిత సలహాలు ఇస్తున్నారని విమర్శించారు. మరో వైపు కేంద్రం లోని బీజేపీ సర్కారు మోటార్లకు మీటర్లు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి చేసిందని, మీటర్లు పెట్టకపోతే రాష్ట్రానికి రావాల్సిన నిధులకు కోత పెడుతామని బెదిరించిందని, అయినా మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని సీఎం కేసీఆర్ తెగేసి చెప్పారని మంత్రి వివరించారు. దేశంలో మోటార్లకు మీటర్లు పెట్టని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. తెలంగాణలో మోటార్లకు మీటర్లు పెట్టకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన 25 వేల కోట్ల రూపాయల నిధులను నిలిపివేశామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొనడాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో రూ.25 వేల కోట్ల నష్టం చేసిన బీజేపీకి ఓట్లడిగే అర్హతే లేదని అన్నారు. మోటా ర్లకు మీటర్లు పెట్టమని బీజేపీ సర్కారు ఒత్తిడి చేసిందని మేము చెబుతుంటే.. లేదు లేదు తమ ప్రభుత్వం ఆ మాటే అనలేదని తెలంగాణ బీజేపీ నేతలు అదర గొట్టింద్రని చెప్పారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో కూడా మోటార్లకు మీటర్లు పెట్టారని, ఒకవేళ కాంగ్రెస్ గెలిచినా రాష్ట్రంలో రైతుల మోటార్లకు మీటర్లు పెడుతారని అన్నారు. పొరపాటున కూడా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయవద్దని కోరారు. అభివృద్ధి సంక్షేమ రంగాల్లో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో నిలపాలని ప్రజల్ని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్నికల్లో ఇస్తున్న హామీలను కూడా తప్పనిసరిగా నెరవేరుస్తుందని పేర్కొన్నారు.

## కర్నె శిరీష(బర్రెలక్క)కు మద్దతుగా ఉప సిబిఐ జెడి లక్ష్మీనారాయణ

- జెడి ఫౌండేషన్ కన్వీనర్ కవితా పింగళి



**ఎల్బీనగర్, నవంబర్ 25 (మనం న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కర్నె శిరీష/బర్రెలక్క కు మద్దతుగా ఉప సిబిఐ జెడి లక్ష్మీనారాయణ తో కలిసి చిన్నం బావి పరిసర ప్రాంతాల్లో ప్రచారంలో పాల్గొన్న జాగృతి అభ్యుదయ సంఘం రైట్ ఓట్ ఛాలెంజ్ టీం భావన శ్రీనివాస్, ఇస్మాయిల్ గురూజి, న్యాయవాది పోతురాజు, శ్రీరాములు గౌడ్, శ్రీనివాసరాజు వెంకటేష్, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, జెడి ఫౌండేషన్ కన్వీనర్ కవితా పింగళి తదితరులు. ప్రచారంలో తన ఎన్నికల గుర్తు ఐన విజిల్స్ 20డజన్లు పంపిణి ఇస్మాయిల్ గురూజి కొంత ఆర్థిక సహకారంను శిరీషకు అందించడమైనది.

## ప్రచారంలో పాల్గొన్న నాయకులు



**రాజేంద్రనగర్, నవంబర్ 25 (మనం న్యూస్) :** నర్ఖుడ గ్రామంలో గడపగడపకు ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించి నాలుగోసారి అసెంబ్లీలో అడుగు పెట్టాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బి సతీష్ పాక్స్ డైరెక్టర్ శివాజీ గుండాల విశ్వనాథం, సందనవెల్లి శ్రీనివాస్, లింగం బిక్షపతి, లింగం నరసింహ, మారెపల్లి రాజు, పులిమమిడి శ్రీనివాస్ గౌడ్, ఏ మహేష్ పర్వతం ప్రభు, పులిమమిడి నరసింహ, బల్లేపు రాజు,పర్వతం మల్లేష్, పర్వతం జగన్, మేడిబై కుమార్, మంచిరేవుల మహేష్, పిల్లి ఈశ్వర్, రోహిత్ గౌడ్, నిఖిల్ మరియు స్థానిక కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విజనరీ లీడర్ ఐకాన్ అవార్డు అందుకున్న చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 25 (మనం న్యూస్) :** రియల్ ఎస్టేట్ రంగంలో అత్యుత్తమ వెంచర్లతోపాటు, కస్టమర్ల యొక్క మన్ననలు పొందిన రియల్ విజన్ హోమ్స్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఢిల్లీలో జరిగిన ఆస్రా 5 వ నేషనల్ సమ్మిట్‌లో 'విజనరీ లీడర్ఐకాన్ అవార్డు' ను తెలంగాణ రేరా ఛైర్మెన్ ఎన్.సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషంతో పాటు మరింత బాధ్యతను పెంచిందన్నారు. స్థాపించిన అనతి కాలంలోనే ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నందుకు గాను ఈ అవార్డును అందజేయడం జరిగిందన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి సమాజంలోని పేదలకు అండగా ఉంటే ఎందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానన్నారు. వినియోగదారుల ఫోరం అయిన ఆసరా ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కూడా ఎంతోమంది వినియోగదారుల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి న్యాయం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కేంద్ర కన్జ్యూమర్ ఎఫైర్స్ సెక్రెటరీ రోహిత్ కుమార్ సింగ్, అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆసరా) ఫౌండర్,




చైర్మన్ హబీబ్ సుల్తాని అలీ, సినీ నటులు అలీ, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యపురి డివిజన్ గణేష్ పురి కాలనీకి చెందిన బిజెపి నాయకుడు విజయ్ కుమార్ బిజెపికి రాజీనామా చేసి జిన్నారం విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి , ఎల్ .బి .నగర్ ఇంచార్జి రామ్మోహన్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు ఈ కార్యక్రమంలో డివిజన్ సినియర్ నాయకులు పవన్ ,రమణ రెడ్డి ,వీరన్న యాదవ్ ,తదితరులు ఉన్నారు.

– రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 25 (మనం న్యూస్) :

# కేసీఆరే హాట్రిక్ సీఎం..

- సీఎం..సీఎం..నినాదాలతో దద్దరిల్లిన కెటీఆర్ మలక్ పేట రోడ్ షో

**మలక్‌పేట్, నవంబర్ 25 (మనం న్యూస్) :** మలక్ పేట బీ ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ మలక్ పేట టీ జంక్షన్ నుంచి ముసారాం బాగ్ మీదుగా సాగిన రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కే టీ ఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ సర్కారు ఏర్పడడం ఖాయమని,కేసీఆరే హ్యాట్రిక్ సీఎం అవుతారని కే టీ ఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదని,24 గంటల ఉచిత విద్యుత్ దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉందా అని ప్రశ్నించారు. ప్రతి పక్షాల మాటలు విని ఆగం కావద్దని బీ ఆర్ ఎస్ గెలిస్తేనే అభివృద్ధి కొనసాగుతదని కెటీఆర్ అన్నారు. కేటీఆర్ మాట్లాడుతుండగా.. సీఎం..సీఎం..నినాదాలతో



దద్దరిల్లింది. సౌమ్యుడు.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తీగల అజిత్ రెడ్డి ని గెలిపించి అసెంబ్లీకి పంపాలని మలక్ పేట ప్రజలను కోరారు.కే టీ ఆర్ రోడ్ షో తో మలక్ పేట బీ ఆర్ ఎస్ సత్తా ఏంటో చూపినమని తీగల సునరిత రెడ్డి తెలిపారు. సభను విజయవంతం చేసిన బీ ఆర్ ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

# దేశానికి మోడీ లాంటి నాయకుడు కావాలి

- కుత్బుల్లాపూర్ రోడ్ షోలో పాల్గొన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- కూన శ్రీశైలం గౌడ్‌కు మద్దతుగా ప్రచారం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అది బిజెపితోనే సాధ్యమవుతుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని హనుమాన్ దేవాలయం వద్ద బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మోడీ లాంటి బలమైన నాయకుడు కావాలని పేర్కొన్నారు. దేశంలో ఉగ్రవాద దాడులు జరగకుండా బలంగా నిలబడిన పార్టీ బిజెపి మాత్రమే అన్నారు నరేంద్ర మోడీ వంటి బలమైన నాయకుడి నాయకత్వంలో దేశం ప్రగతి పదాన నడుస్తుందన్నారు. బిజెపికి ఓటు వేస్తే జనసేనకు వేసినట్టేనని, మోడీకి ఓటు వేస్తే పవన్ కళ్యాణ్ కు వేసినట్టేనని పేర్కొన్న ఆయన ఈ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గెలిపించాలన్నారు. భవిష్యత్తులో కుత్బుల్లాపూర్ లో ఏ సమస్యలు ఉన్న భారతీయ జనతా పార్టీ, జనసేన సమిష్టిగా పోరాడుతుందన్నారు. చివరగా కుత్బుల్లాపూర్ ప్రజల ప్రేమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా మధ్యాహ్నం మూడు గంటలకు రోడ్ షో ప్రారంభమవుతుందని మొదట్లో పేర్కొన్నప్పటికీ పవన్ కళ్యాణ్ సాయంత్రం 6:30 గంటలకు హనుమాన్ దేవాలయా వద్దకు చేరుకున్నారు. అయినప్పటికీ బిజెపి శ్రేణులు, జనసైనికులు గంటల తరబడి పవన్ కళ్యాణ్ రాక కోసం ఎదురు చూశారు. పవన్ కళ్యాణ్ తన ప్రసంగాన్ని ముగించుకుని వెళ్తుండగా సీఎం, సీఎం అంటూ కార్యకర్తలు, జనసైనికులు బిగ్గరగా నినాదాలు చేశారు. నిజాంపేట్‌లో నిర్వహించిన రోడ్ షో సక్సెస్ కావడంతో బిజెపి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్ షోలో పవన్ కళ్యాణ్‌తో పాటు బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ జనసేన ఇంఛార్జ్ నందగిరి సతీష్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు ఆకుల సతీష్, జన సైనికులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## మీ బిడ్డని ఆశీర్వదించి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి

- జెడ్పీటీసీ ప్రమోదిని దేవి



**యాలాల్, నవంబర్ 25 (మనం న్యూస్):** మీ బిడ్డను పైలెట్ రోహిత్ రెడ్డి ని మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధికి పట్టం కట్టండి అని జెడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. యాలాల మండలం హాజీపూర్ కిష్టాపూర్ సంఘం దేవనూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సవంత్సరాలు వెనక్కు పోతం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని అన్నారు, కారు గుర్తుకు ఓటు వేసి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు బిఆర్ఎస్ మెనీ ఫస్ట్ ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ 3000 కళ్యాణ లక్ష్మి రైతుబంధు వికలాంగులకు 6000 గ్యాస్ సిలిండర్ 400 మన కేసీఆర్ చేపట్టిన ప్రతి ఒక్కరు సద్వినిచేసుకోవాలని ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా జడ్పీటి సి సంధ్యారాణి సిద్రాల శ్రీనివాస్ హాజీపూర్ సర్పంచ్ శ్రీనివాస్ ప్రవీణ్ సంగం సర్పంచ్ శ్రీలత అనంతయ్య దేవనూర్ మాజీ డైరెక్టర్ ఆశన్న దేవనూర్ సర్పంచ్ శివకుమార్ డైరెక్టర్ వెంకటయ్య లాలూ ముదిరాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్కే పురంలో రోడ్ షో

**మహేశ్వరం, నవంబర్ 25 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి రోడ్ షో 26 న ఆదివారం ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేజ్ 1 హనుమాన్ గుడి నుండి ఎన్టీఆర్ ఫేజ్ 3 వరకు ఉంటుందని నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రుద్రారం లో పైలట్ రోహిత్ రెడ్డి గెలుపుకు ముమ్మర ప్రచారం



**పెద్దేముల్, నవంబర్ 25(మనం న్యూస్):** పెద్దేముల్ మండలం రుద్రారంలో మాజీ వైస్ ఎంపీపీ పి. గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులతో కలిసి గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకువివరించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కొత్తగా రైతుబీమా పథకం తరహాలో 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటిటి ధీమా'పేరుతో బీమా పథకం ప్రకటించారు. ఈ పథకం కింద అర్హులైన వారందరికీ రూ.5 లక్షల సాధారణ బీమా చేయనున్నారు. రైతుబీమా తరహాలోనే.. సహజ మరణం పొందిన వారికి కూడా రూ. 5 లక్షలు సాయం చేయనున్నట్లు తెలిపారు.అలాగే రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. అన్ని సామాజిక పెన్షన్లు రూ. 5 వేలకు పెంచనున్నట్లు కేసీఆర్ ప్రకటించార నారు దివ్యాంగులకు పెన్షన్ ప్రస్తుతం రూ. 4 వేలు ఇస్తుండగా రూ.6 వేలకు పెంచుతామన్నారు. వారు తెలిపారు. నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# వేసిన రోడ్లపై రోడ్డు వేస్తు కమీషన్లకు కక్కుర్తి పడుతున్న ఎంఐఎం

- వారం రోజుల్లో ఇంటికే
- అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే
- ఓల్డ్ మలకపేట్‌లో పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్





**మలక్‌పేట్, నవంబర్ 25 (మనం న్యూస్) :** వేసిన రోడ్లను తవ్వి వాటిపై రోడ్డు వేస్తూ ప్రజాధనానన్ని కాంట్రాక్టర్లకు దోచి పెట్టడమే ఎంఐఎం పార్టీ అభివృద్ధి అంటూ మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఓల్డమలక్పేట్ డివిజన్లోని వాటర్ ట్యాంక్, సద్దాం హోటల్, నూర్ మజీద్, బారగల్లీ, వాహెద్నగర్, న్యూ వాహె ద్నగర్, జియ ఉల్ హగ్ మస్జీద్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. కాల నీలు, బస్తీలలోని ప్రజల వద్దకు వెళ్లి మీ బిడ్డగా వస్తున్నాని, మీ విలువైన ఓటను కాంగ్రెస్ పార్టీకి వేసి ఆశ్వీరిందించాలని కోరారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన రోడ్లను అనవసరంగా తవ్వతూ, తిరిగి దానిపై కొత్తగా రోడ్డువేసినట్లు నాసిరకం పనులు చేస్తూ ఇదే అభివృద్ధి అంటూ ఎంఐఎం పార్టీ చెప్పకుంటుందని ఆరోపించారు. కమిషన్లకు అలవాటు పడి ప్రజాధనాన్ని దోచేస్తున్నారని ఆరోపించారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆశయాలకు తగ్గట్టగా ప్రజాపాలన అందించేందుకు ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రతి కాలనీ, బస్తీలలో అభివద్ధి చేసి చూపిస్తమాన్నరు. ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుందని మరో వారం రోజుల్లో మూటు ముల్లె సర్ధుకొని పోతుందంటూ జోస్యం చెప్పారు. నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందిస్తూ మలక్పేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్, నాయకులు రాజశేఖర్, బాబుశ్రీను, రాధిక , ఆకుల రాజేష్, సిపిఐ నాయకులు మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి సర్కారును దించుడే..!

- కారు టైం అయిపోయింది, కాంగ్రెస్ టైం వచ్చింది
- తాండూరు పట్టణంలో జోరుగా ఎన్నికల ప్రచారంలో

**ఎం.శ్రీనివాస్**

**వికారాబాద్ నవంబర్ 25 (మనం ప్రతినిధి):** ఈ అసెంబ్లీ ఎన్నికల్లో దోపిడికి పాల్పడుతున్న సర్కారును దించేయాలని కాంగ్రెస్ పార్టీని ఎం శ్రీనివాస్ శనివారం రోజున తాండూర్ నియోజకవర్గం బసిర్మియ తండా రాజీవ్ కాలనీ వివిధ చోట్ల కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు మనోహర్ రెడ్డి గారికి ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు ఇన్ని రోజులు టిఆర్ఎస్ పాలనలో దళిత బందు గాని బీసీ బందు కానీ పథకాలన్నీ కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే అనుచరులకు అందుతున్నాయని అన్నారు చెయ్యి గుర్తుకు ఓటు వేసి బుయ్యని మనోహర్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు బుయ్యని మనోహర్ రెడ్డి గారు తప్పకుండా గెలవబోతున్నారు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇల్లు గాని పథకాలు కానీ అందుతాయని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ ప్రభంజనం అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ అయనవెనుక సురేష్ రమేష్ నవీన్ ఖయ్యూం నర్సింలు మరియు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దొరను సాగనంపేందుకే కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కోటపల్లి, నవంబర్ 25 (మనం న్యూస్): రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి గత తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రజల రక్తాన్ని తాగిన కేసీఆర్ దొరను సాగనాంపేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అభిమాని కలిసికట్టుగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని కోటపల్లి మాజీ జెడ్పిటిసి గడ్డ కింది అంజయ్య, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు నక్కల బందయ్యలు అన్నారు. శనివారం అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో గడపగడపకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

**- కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు...**

శనివారం కోటపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం అనంతరం కుమ్మరి గల్లి నుండి కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి యాదయ్య, కుమ్మరి బందయ్య, కుమ్మరి లక్ష్మయ్య, కుమ్మరి శేఖర్, కుమ్మరి చంద్రప్ప, కుమ్మరి శీను, కుమ్మరి బసయ్య, కుమ్మరి నర్సింలు, కుమ్మరి బుగ్గయ్య, బాలయ్య, భీమయ్య లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి సాధారణంగా ఆహ్వానించి తాండూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని 9 ఏళ్ల కాలం పాటు దోచుకున్న కేసీఆర్ ను గద్దెదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నేడు ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలో ప్రజల ఉత్సాహాన్ని చూస్తే తెలుస్తుంది అన్నారు. కేవలం ఎన్నికల సందర్భంలో నాయకులను కొనడం, ఓటర్లకు డబ్బులు ఎరా చూపి మోసం చేయడం కెసిఆర్ కు అలవాటుగా మారింది అన్నారు. ఇంతకాలం కేసీఆర్ చేస్తున్న మోసాలను గమనించిన ప్రజలు గద్దె దించేందుకు సిద్ధమయ్యారని ఇక కెసిఆర్ రెస్టు తీసుకునేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బిఆర్ఎస్ నేతల మృతి

- శోకసంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు
- రేపటి కేటీఆర్ పర్యటన రద్దు
- అంత్యక్రియలకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరు





బషీరాబాద్ నవంబర్ 25 (మనం న్యూస్): తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతూ శనివారం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఘటన తాండూరు బిఆర్ఎస్ లో విషాదం రేపింది. హైదరాబాద్ లో ఉండే గ్రామ ఓటర్లను కలిసి బిఆర్ఎస్ ఓటు వేయాలని విజ్ఞప్తి చేసేందుకు తాండూరు నుంచి బిఆర్ఎస్ నేతలు తూఫాన్ వాహనంలో బయల్దేరారు. హైదరాబాద్ శివారులోని అజీజ్ నగర్ వద్ద తుఫాన్ వాహనం రోడ్డు ప్రమాదంకు గురైంది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న బిఆర్ఎస్ నేతలు లక్ష్మయ్య(విశ్రాంత ఉద్యోగి), రమేష్ లు అక్కడికక్కడే చనిపోయారు. గాయపడిన మరో 6 మందిని హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి సీరియస్ గా ఉంది. ఈ ఘటన తాండూరు బిఆర్ఎస్ లో తీవ్ర విషాదం రేపింది. రోడ్డు ప్రమాదంపై తాండూరు బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బలమైన పార్టీ నేతలను కోల్పోయామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు. గాయపడిన బిఆర్ఎస్ నాయకులకు హైదరాబాద్ లో మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరు బిఆర్ఎస్ నేతల అంత్యక్రియలు స్వగ్రామం బషీరాబాద్ మండలం దామర్ చెడ్ లో శనివారం రాత్రి నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తాండూరులో తలపెట్టిన మంత్రి కేటీఆర్ రోడ్ షోను బిఆర్ఎస్ పార్టీ రద్దు చేసుకుంది. పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతిలో ఉన్నందున మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచార రోడ్ షోను రద్దు చేసినట్లు పార్టీ నేతలు వెల్లడించారు.

# మీ బిడ్డను ఆశీర్వదించండి.. అభివృద్ధికి పట్టం కట్టండి..

- బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సవంత్సరాలు వెనక్కు పోతం
- జెడ్పీటీసీ ప్రమోదిని

బషీరాబాద్ నవంబర్ 25 (మనం న్యూస్): మీ బిడ్డను పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధికి పట్టం కట్టండి అని జెడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి, గంగ్వార్, క్యాద్గిరా, నావంద్గి గ్రామా ల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సవంత్సరాలు వెనక్కు పోతం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని అన్నారు, కారు గుర్తుకు ఓటు వేసి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో మునీందర్ రెడ్డి మాణిక్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి దస్తయ్య గౌడ్, పాండు సౌకరి నరేందర్ రెడ్డి,అంజిలప్ప గోపాల్ భీమప్ప ప్రభాకర్, బుజ్జప్ప, బసప్ప నర్సింలు,ఈరప్ప ,అరుణ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మైల్వార్ గ్రామంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం



బషీరాబాద్ నవంబర్ 25 (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో మైల్వార్ గ్రామంలో యువకులు అబ్దుల్ కలీల్ ,వినోద్ కుమార్, ఎండి ఇద్రాస్, ఎండి ఇర్ఫాన్, జి రాజు, ఉమేష్ శెట్టి, ఖాన్, ఇమ్రాన్ ఎండి, ఆఫీజ్, ఎండి తాహీబ్, ఖాదర్ ,దినేష్ యువకులు కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు చూయిస్తూ బిఆర్ఎస్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ జోరుగా ప్రచారం కొనసాగడం జరిగింది ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్గి గ్రామస్తులు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సత్యనారాయణ రెడ్డి



బషీరాబాద్ నవంబర్ 25 (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి చెందిన తిక్కఅనంతప్ప, కొత్తూరు వెంకటప్ప పార్వతప్ప, జడలనర్సింలు, రుద్రారం ఆశప్ప, కొత్తూరు గోవింద్ బాలప్ప, కొత్తూరు సాయిలు, ఈర ప్ప, కే, రాములు శ్రీశైలం నర్సిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి.సత్యనారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి మ నోహర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ముం దుకు వచ్చారు, ఈ కార్యక్రమం జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచం గుర్తుపై ఓటేయండి

- మార్పుకోసం చోటివ్వండి
- బిఎంపి అభ్యర్థి సూర్యనాయక్



కోడంగల్ నవంబర్ 25 (మనం న్యూస్): ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో బిఎంపి అభ్యర్థి రాతన ప్రచారంలో వేగం పెంచారు.ప్రచార రథాలు సిద్ధం చేసుకొని గ్రామ గ్రామాన తిరుగుతున్నారు. ఉద్యమ నాయకుడిగా, బహుజన సంఘాల నాయకుడిగా అనునిత్యం ప్రజల్లో ఉండే మనిషినని, తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ప్రజలతో అంటున్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును మంచం గుర్తు పై వేసి తనను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతున్నారు.

## ప్రసాద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్



**కోటపల్లి నవంబర్ 25 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ తోటే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని, 9 ఏళ్ల నియంత పాలనను తరిమి కొట్టేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుంబించాలని కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటిపల్లి మండలంలోని మలిశెట్టిపల్లి తండా, కంకణాలపల్లి గ్రామాలలో గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. పేదల వెంట ఉండే అభివృద్ధి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన వారు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2,500 రూపాయలు, రైతు భరోసా ద్వారా రైతులకు రూపాయలు 15,000, వ్యవసాయ కూలీలకు 12000, వరి పంటలకు 500 బోనస్, గృహ జ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు లేని వారికి ప్రభుత్వ ఇంటి స్థలాన్ని ఇవ్వడంతో పాటు ఐదు ల క్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయ న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రైతు రుణమాఫీ రెండు లక్షలు మాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి.. పైలెట్‌ను గెలిపించండి

- గడపగడపకు ఎన్నికల ప్రచారం



**కోటపల్లి నవంబర్ 25 (మనం న్యూస్):** ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే నాయకులకు బుద్ధి చెప్పేందుకు అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డినే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని కోటపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అన్నారు. శనివారం అసెంబ్లీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండలం ఓగులాపూర్, కోటపల్లి మండల కేంద్రంలో స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు నియోజకవర్గం తో పాటు అన్ని గ్రా మాలు అభి వృద్ధి చెందినాయని మరింత అభివృద్ధి చెందేందుకు మరో సారి బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజా రిటీతో గెలిపించుకుంటే గ్రామం రూపురేఖలు మారు స్తాడని ఇప్పటికే ఎన్నడు లేని విధంగా గ్రామం అభివృద్ధి జరిగిం దని గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, పతంగి పాండు, ఉప్పరి మహేందర్, సదానందం, సమ్మయ్య, ఎంపిటిసి మహేష్ గౌడ్, అమర్నాథ్ రావు, బక్క రెడ్డి, రాములు, బీమురెడ్డి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోడంగల్‌లో రోజు రోజుకు పెరుగుతున్న ఎన్నికల ప్రచారం జోరు

- ఊరూరా కార్యకర్తల కోలాహలం
- జోరుమీదున్న కారు
- కనిపించని కాంగ్రెస్ అభ్యర్థి
- ఎవరు గెలిచినా ఒరిగేదేం లేదంటున్న ప్రజలు



**కోడంగల్ నవంబర్ 25 (మనం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు.ఒకవైపు ప్రచార రథాలు, కళాజాత బృందాలు ఆటపాటలు తో ప్రజలను చైతన్య పరుస్తూ ఊరూరా తిరుగుతున్నాయి. మరోవైపు అభ్యర్థులు రోజుకు కొన్ని గ్రామాల చొప్పున తమ సెకండ్ క్యాడర్ నాయకులతో, ప్రతి గ్రామంలో గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఓటర్లను ఉత్తేజ పరుస్తున్నారు.తమ పార్టీకే ఓటు వేయాలంటూ, పార్టీ గుర్తులు, మేనిఫెస్టో లు పట్టుకుని ప్రతి ఓటరు చెంతకు చేరి తమ వైపుకు ఓటర్లను తిప్పుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు.పోటీలో నిలిచిన ఏపార్టీ నాయకులు కూడా తామేమీ తక్కువ కాదనీ, ఒకరికి ధీటుగా మరొకరు తమతమ కార్యాచరణ ను కొనసాగిస్తున్నారు.తాము గెలిస్తే ఇది చేస్తాం, అది చేస్తామంటూ ప్రజల చెంతకు నాయకులు వెళ్తున్నారు. కానీ కోడంగల్ ప్రజలు మాత్రం ఎవరు గెలిచిన తమకు ఒరిగేదేం లేదన్నట్లు మూతులు తిప్పుతున్నారు.ఈమాట నిజమే అనడంలో ఆశ్చర్యం పొందనవసరం కూడా లేదు.కోడంగల్ అసెంబ్లీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎంతో మంది ఎమ్మెల్యేలు మారారు. కానీ ప్రజల తలరాతలు మారలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది కోడంగల్. ఉమ్మడి రాష్ట్రంలో గాని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గానీ అప్పటికీ, ఇప్పటికీ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కేవలం కూతవేటు దూరం లోనే ఉంది. కానీ ఎలాంటి అభివృద్ధి జరగలేదు. హైదరాబాద్ కు చాలా దూరంలో ఉన్నప్పటికి నాడు ఉమ్మడి రాష్ట్రంలో కానీ, నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో కానీ అభివృద్ధి చెందిన నగరాలు చాలానే ఉన్నాయి. కానీ కోడంగల్ ను మొదటగా మహబూబ్ నగర్ నుండి వచ్చిన అచ్చుతారెడ్డి, రుక్మారెడ్డి లు, ఆ తర్వాత స్థా నికులైన నందారం వెంకటయ్య, సూర్యనారాయణ లు గురునాథ్ రెడ్డి లు ఒకరి తర్వాత మరొకరు గా పాలించిన తూతూమంత్రంగానే పాలన జరిగింది. అనంతరం నాటి టిటిడిపి అభ్యర్థి గా ,నేటి కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రెండు సార్లు గెలిచినప్పుడు యువనాయకుడు వచ్చాడు,మంచి వాక్చాతుర్యం గలవాడు ఇప్పుడైనా కోడంగల్ అభివృద్ధి చెందుతుందనుకున్నారు కోడంగల్ ప్రజలు. కానీ అప్పుడు కూడా ఏమీ జరగలేదు. కనీసం ఆయన ప్రజలను పలుకరించిన పాపాన పోలేదు.. ప్రజలకు ఏనాడూ అందుబాటులో లేడు. పేపర్ టీవీలలో ఇంటర్వ్యూ లు ఇచ్చి కోడంగల్ పేరిట తాను మాత్రం రాజకీయంగా అందనంత ఎత్తుకు ఎదిగిండు. కోడంగల్ మాత్రం ఎక్కడ ఉన్న కోడంగల్ అక్కడే ఉన్నది. అనంతరం తెలంగాణ ఏర్పాటు జరిగిన ఐదేళ్ల తర్వాత పట్నం నరేందర్ రెడ్డి కోడంగల్ లో అడుగుపెట్టారు. ఆయన సోదరుడు పట్నంమ హేందర్ రెడ్డి మంత్రిగా ఉండడంతో ఆయన అండదండలు, కేసీఆర్ కేటీఆర్ లతో సన్నిహితంగా ఉంటూ కోడంగల్ కు నిధులు తీసుకువచ్చి ఎంతోకొంత అభి వృద్ధి చేశాడనడంలో సందేహం లేదు. రోడ్డు వెడల్పు పనులు, ఆసుపత్రి నిర్మా ణాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, గ్రామాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు, ఫార్మేషన్ రోడ్లు, సిసిరోడ్లు, బిటి రోడ్లు వంటివి నిర్మించడంతో కోడ ంగల్ కొత్తశోభను సంతరించుకుంది. ప్రజల మాట అంతేగాక గత నాయకులకు పట్నంనరేందర్ రెడ్డికి గల వ్యత్యాసం ఏంటనేది ప్రజలు తమనోటి ద్వారా చెబుతున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే కోడంగల్ నియోజవర్గం ఏర్ప డినది మొదలుకొని గత ఐదేళ్ల క్రితం వరకు ఏ ఎమ్మెల్యే కూడా ప్రజల చెంతకు రాలేదనీ, నరేందర్ రెడ్డి గెలిచిన తర్వాత ఐదేళ్ల కాలం ప్రజలతోనే ఉన్నారనీ, ఇలాంటి నాయకుడు కావాలని ఎన్నోఏళ్ళు ఎదురు చూశామని నరేందర్ రెడ్డితో అది సాధ్యమైందని, ప్రజల చెంతకు పాలన వచ్చిందని ప్రజలు చెప్పు కుంటున్నారు. సాధారణ వ్యక్తి తన దగ్గర పోయినా కూడా నోరారా పలుకరిస్తాడనీ, ఎలాంటి భేషజాలు లేకుండా అందరినీ సమానంగా చూసిన ఏకైక నాయకుడు నరేందర్ రెడ్డి అని ప్రజలు అంటున్నారు.గురునాథ్ రెడ్డి, నందారం వెంకటయ్య, సూర్యనారాయణ లు స్థానికులైనప్పటికీ ప్రజల చెంతకు రాలేదని, ప్రజల గోడు వినలేదనీ, ప్రతి ఊరిలో తమకు సంబంధించిన ఒక నాయకుడు ద్వారా మాత్రమే వారి పాలన సాగిందనీ, పట్నంనరేందర్ రెడ్డి మాత్రం ప్రజల చెంతకు చేరారని కొనియాడుతున్నారు. ఆయన ఇంటిపేరు మాత్రమే పట్నం ఆయన మాత్రం పల్లె నరేందర్ అని, ప్రజల నరేందర్ అని గ్రామాల్లో ప్రజలు ముఖ్యంగా యువకులు పేర్కొంటున్నారు.. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో నియోజకవర్గ పరిధిలో అభ్యర్థులు తమ తమ ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. బరిలో నిలిచిన 13 మంది అభ్యర్థులు ఎవరూ ఎవరికి తక్కువ కాదన్నట్లు పోటాపోటీగా బిజీబిజీగా గడుపుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ఐదేళ్ల కాలంలో తాను చేసిన అభివృద్ధి ని, చేయబోయే అభివృద్ధి ని బిఆర్ ఎస్ అధినేత గులాబీ బాస్ రూపొందించిన మేనిఫెస్టో తో ప్రజల్లోకి వెళ్తున్నారు. అభివృద్ధి చేశానని, అండగా ఉంటానని, పట్నంలో కాదు ప్రజల్లో ఉంటానని ప్రజలకు భరోసా ఇస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు.. కానీ కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్ రెడ్డి రెండు చోట్ల నామినేషన్ వేయడం పట్ల కోడంగల్ ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు కొంత అసహనంగా ఉంటున్నారు. నామినేషన్ వేసిన రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర మంతటా పర్యటిస్తూ, కోడంగల్ లో మాత్రం గురునాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి లకు అప్పగించారు. ఒకవేళ రేవంత్ రెడ్డిని గెలిపిస్తే కూడా గురునాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి లే దిక్కు అని, తాను కూడా ఇదివరకే ప్రకటించారు నేనున్నా లేకున్నా తిరుపతి రెడ్డి, గురునాథ్ రెడ్డిలు కోడంగల్‌లో ఉంటారు నన్ను గెలిపించండి అని చెప్పిన మాటను నెమరు వేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు ఇదెక్కడి వ్యవహారం అనుకుంటున్నారు.గతంలోనూ ఇదే తంతూ, నేడు పిసిసి అయ్యాకా కూడా ఇదే తంతు అంటూ కోడంగల్ ప్రజలు ముఖ్యంగా ప్రత్య ర్థులు దీనిని తెరపైకి తీసుకొస్తూ రేవంత్ ఓటమి లక్ష్యం గా పావులు కదుపుతు న్నారు. కోడంగల్ ప్రజలు ఆశిస్తున్నది రాజధాని కి సమీపంలో, కృష్ణా నదికి అంచున ఉన్న కోడంగల్ కు కనీసం రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీ, వ్యవసాయానికి సాగునీరు అందక ఎడారి గా మారింది. ఇక్కడి ప్రజలు నూటికి తొంభై శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగించే వారే. వ్యవసాయ సాగునీరు అందిస్తామని నాటి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మొదలు కొని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం ఈవిషయాన్ని లేవనెత్తారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలు కేవలం నీటి మూటలు గానే మిగిలాయి తప్ప సాగునీరు రాలేదు. గత ఎన్నికల సమయంలో మంత్రి కేటీఆర్ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించడంతో సాగునీరు వస్తదని ఆశలు పెట్టుకున్న కోడంగల్ ప్రజల ఆశయాలు గాల్లో తేలిపోయాయి. కృష్ణా జలాలు కానీ, పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా గాని సాగు నీరందిస్తామనడం రాజకీయ నాయకుల మాటలు మాటలవరకే అవుతున్నాయి. కార్యాచరణ దాల్చడం లేదు. రైల్వే లైన్ ఏర్పడితే హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర, వంటి పట్టణాలకు చేరుకోడానికి ప్రయాణ సౌలభ్యం ఏర్పడుతుంది కానీ అదీ కార్యాచరణ దాల్చలేదు.. ఎన్నికల వాగ్దానాలకే పరిమితమవుతుంది.పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశం కోడంగల్. కానీ ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పపోవడం కోడంగల్ ప్రజల దౌర్భాగ్యంగా వాపోతున్నారు స్థానికులు. గతంలో ఇక్కడ నల్లబండలకు ప్రసిద్ధ చెందిన ప్రదేశం.పూర్వకాలంలో ఇక్కడ నల్లబండలు లభ్యమవడంతో ఇంటిపైకప్పులకు నల్లబండలు విరివిగా వాడేవారు. ఇక్కడ సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పడితే ఇక్కడ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, మెండుగా లభిస్తాయి. కానీ ఎన్నికల సమయంలో మాత్రమే పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటూ వాగ్దానాలు ఇచ్చి, ఎన్నికల తర్వాత ఏరుదాటిన బోడ మల్లయ్య చందంగా నాయకులు తీరు ఉండడం శోచనీయం.ఈసారైన కోడంగల్ లో సిమెంట్ ఫ్యాక్టరీ, రైల్వే లైన్ ,సాగునీరు అందుతుందా?అని ప్రజలు ఆశిస్తున్నారు.. ప్రభుత్వం అందించే ఉచితాలు ఏవీ ఇవ్వకున్నా సరే కానీ, సాగునీరు, రైల్వే లైన్, పరిశ్రమలు ఏర్పాటు వంటివి జరిగితే మా బ్రతుకుల్లో వెలుగులు నిండు తాయ ఇక్కడి స్థానికులు అంటున్నారు.



## ప్రచారంలో దూసుకెళ్తున్న భేరీ రాంచందర్ యాదవ్



**పరిగి నవంబర్ 25 (మనం న్యూస్):** పరిగి అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన భేరీ రాంచందర్ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాను ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని దాదాపుగా ప్రతి గడపను తాకారు. బిసి సంఘాల నాయకులు, మహిళలు యువకులు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో యాపిల్ పండు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీ తో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరోసానిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు.తాను ఇప్పటికే మండలం లోని మిట్టకంకల్ గ్రామంలో ఉపసర్పంచ్‌గా,బిసి సంఘం రాష్ట్ర నాయకుడుగా, ప్రజలందరికీ సుపరితుడే.మరియు తన తల్లి తండ్రుల పేరిట భేరీ వెంకటమ్మ, వెంకటయ్య మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, సమాజానికి ఎంతో సేవచేస్తున్నారు. ప్రజా సేవ చేయడంలో తాను ఇప్పటికే పరిగి నియోజకవర్గం లో అందరికీ సుపరిచితుడే. అందరికీ సుపరిచితుడు కావడంతో, నిస్వార్థ ప్రజాసేవలో అనుభవమున్న భేరీ రాంచం దర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారనడం లో అతిశ యోక్తి లేదు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

- మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా



**బషీరాబాద్, నవంబర్ 25 (మనం న్యూస్):** తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామర్చేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు లక్ష్మయ్య, రమేష్ హైదరాబాద్‌లో ఉండే గ్రామానికి చెందిన ఓటర్లను కలిసి.. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని రిక్వెస్ట్ చేసేందుకు తుపాను వాహనంలో బయలుదేరగా హైదరాబాద్ అజీజ్ నగర్ సమీపంలో వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో వారు ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారు దామర్చేడ్ గ్రామంలో నిర్వహించిన రమేష్ అంత్యక్రియల్లో పాడె మోశారు. రమేష్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని.. నా వంతుగా అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ ఒక మంచి నాయకులను కోల్పోయిందని.. రమేష్, లక్ష్మయ్యల మృతి పార్టీకి తీవ్ర నష్టామన్నారు. అదే విధంగా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు మెరుగైన చికిత్స అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్ణ పురుషోత్తం రావు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే బిసి భవన్‌కు కృషి చేసిన ఏకైక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

- అన్ని మండలాల్లో బీసీ భవన్‌కు రోహిత్ రెడ్డి హామీ
- రోహిత్ రెడ్డి తోనే బీసీల ప్రగతి
- రెడిఘనాపూర్ ప్రచార సభలో రాజ్ కుమార్



**బషీరాబాద్ నవంబర్ 25 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు ఇతర ఎమ్మెల్యేలు చేయని విధంగా బీసీ సమీకృత భవనంకు స్థలాన్ని కేటాయిస్తూ రెండు కోట్ల నిధులు కేటాయించిన ఏకైక ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల్ రెడ్డిఘనపూర్ చిన్నగొట్టిగా నవల్గా నీళ్లపల్లి జలాల్పూర్ మైల్వార్ తదితర గ్రామాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ రెడిఘనాపూర్ గ్రామంలో బషీరాబాద్ మండల బిసి సంఘం అధ్యక్షులు నరేందర్ ఏర్పాటుచేసిన ఎన్నికల సభలో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పైలట్ రోహిత్ రెడ్డి గారికి ఓటు వేయాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ భవన్ కు నిధులు కేటాయించిన ఏకైక వ్యక్తి రోహిత్ రెడ్డి అని రోహిత్ రెడ్డిని మల్లొకసారి గెలిపించుకుంటే ప్రతి మండల కేంద్రంలో బీసీ భవన్ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ సుకుర్ బీసీ సంఘం నాయకులు బసవరాజ్ రాము ముదిరాజ్ హరి ప్రసాద్ వెంకట్ ప్రజా ప్రతినిధులు రామకృష్ణగౌడ్ శిరీష వెంకట్ రామ్ రెడ్డి ముకుంద దుర్గయ్య సుధాకర్ రెడ్డి బుగ్గప్ప పోసినప్ప అనిల్ పోచయ్య వెంకటయ్య మహబూబ్ అనిల్ సురేష్ రాములు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లోకి



**కోటపల్లి నవంబర్ 25 (మనం న్యూస్):** గత 60 ఏళ్ల కాలం పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని కేవలం 9 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడు కేసీఆర్ అని ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శనివారం కోటపల్లి మండల పరిధిలోని బారువాదు, ఎన్నారం, రాంపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుట్టమీది నరసింహులు తన అనుచరులతో ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి రంజిత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం కూడా గ్రామాలను పట్టించుకున్న దాఖలాలు లేవని, పేదల కుటుంబాలకు అండగా నిలిచి సంక్షేమం అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ సర్కార్ కి చెందిందని అన్నారు. ప్రతి టిఆర్ఎస్ పార్టీ అభిమాని, కార్యకర్త, నాయకుడు కారు గుర్తుకు ఓటు వేసి వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనందును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనిల్, సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు తదితరులు ఉన్నారు.